తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

ఆంధ్ర ప్రదేశ్



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి : 04 సంచిక : 169 విజయవాడ సంపాదకులు బి.అనిల్ కుమార్ 14-నవంబర్ 2024 పేజీలు : 10 వెల రూ.6/




## అలాచేస్తే..ఇంటింటికి రూ.75,000

రాంచీ: సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకునే ప్రతి ఇంటికి కేంద్రం రూ.75,000 నుంచి రూ.80,000 ఇస్తుందని ప్రధాన నరేంద్ర మోదీ అన్నారు. సోలార్ ప్యానెల్స్ నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్‌కు ఎలక్ట్రిసిటీ బిల్లు ఉండదని – చెప్పారు. ఇంటి అవసరాలకు మించి ఉత్పత్తయ్యే విద్యుత్‌ను ప్రభుత్వం కొనుగోలుచేస్తుందని జారా?ండ్ లో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ తెలిపారు.

2లో



### ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన

# బ్రిటీష్ హైకమిషనర్ లిండీ కామెరాన్

-చంద్రబాబును డైనమిక్ నేతగా అభివర్ణించిన బ్రిటీష్ హైకమిషనర్

-టెక్నాలజీ పట్ల అనురక్తి ఉన్న నాయకుడని కితాబు

-చంద్రబాబును కలవడం సంతోషదాయకమని వెల్లడి

భారత్ లో బ్రిటన్ హైకమిషనర్ లిండీ కామెరాన్ నేడు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. దీనిపై ఆమె సోషల్ మీడియాలో స్పందించారు. డైనమిక్ నేత, టెక్నాలజీపై బాగా పట్టున్న వ్యక్తి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలవడంతో సంతోషదాయకమని పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి, భారతదేశ పురోగతి పట్ల ఆయన విలువైన ఆలోచనల గురించి తెలుసుకోవడం ఈ భేటీ వెనుక ఉద్దేశమని వెల్లడించారు.

2లో




## జడ్పీ.. సాగునీటి సలహా మండలి సమావేశాలు రద్దు

-ఈ వారంలో రెండు ప్రభుత్వం శాఖల తీరు ప్రశ్నార్థకం

-ఎన్నికల కోడ్ ఉన్నా జడ్పీ ప్రత్యేక సమావేశానికి ఓకే

-ఆనక సమావేశం రద్దు

-అదే బాటలో సాగునీటి సలహా మండలి సమావేశం

2లో



### రెండో రోజు కొనసాగుతున్న

## అసెంబ్లీ సమావేశాలు

రెండో రోజు అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవగా.. స్పీకర్ ప్రశ్నోత్తరాలు చేపట్టారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో రైలుపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయణ ఈ మేరకు సమాధానం ఇచ్చారు.

2లో



### చిల్డ్రన్స్ డే స్పెషల్..

## మీ పిల్లలను ఇలా సర్ ప్రైజ్ చేయండి..

ప్రతి సంవత్సరం నవంబర్ 14న (పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా), బాలల దినోత్సవం 2024) (బాలల దినోత్సవం 2024) దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. ఈరోజు పిల్లలకు చాలా ప్రత్యేకమైనది. ఈ సందర్భంగా పాఠశాలల్లో పలు రకాల కార్యక్రమాలు నిర్వహిస్తా్. అంతే కాదు ఇంట్లో కూడా మీ పిల్లలతో కొన్ని ప్రత్యేక విందులు నిర్వహించుకోండి. ఈ సందర్భంగా మీరు మీ పిల్లలకు ప్రత్యేకమైన బహుమతులు అందించండి.

2లో

## అవినీతి అధికారి అవుట్



-ఉషారాణిని విచారిస్తున్న త్రిసభ్య కమిటీ (ఫైల్)

-పూర్వ ఇన్‌చార్జి డీపీవో, డీఎల్‌డీవో ఉషారాణి సస్పెన్షన్

-ఉత్తర్వులు జారీచేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ

-గాలిలో ఉన్న ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇచ్చేందుకు గ్రీన్‌సిగ్నల్

2లో

## వైసీపీకి బిగ్ షాక్

-లోకేశ సమక్షంలో నేడు టీడీపీలో చేరనున్న రాజీవ్ కృష్ణ

-ముగ్గురు జడ్పీటీసీలు, ఒక ఎంపీపీ, పలువురు నేతలు కూడా

రాజమహేంద్రవరం-

జిల్లాలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. ప్రముఖ పారిశ్రామికవేత్త, వైసీపీ మాజీ సలహాదారు ఎస్.రాజీవ్‌కృష్ణ తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు.

2లో



# ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన బ్రిటీష్ హైకమిషనర్ లిండీ కామెరాన్

**-చంద్రబాబును డైనమిక్ నేతగా అభివర్ణించిన బ్రిటీష్ హైకమిషనర్**

**-టెక్నాలజీ పట్ల అనురక్తి ఉన్న నాయకుడని కితాబు**

**-చంద్రబాబును కలవడం సంతోషదాయకమని వెల్లడి**

భారత్ లో బ్రిటన్ హైకమిషనర్ లిండీ కామెరాన్ నేడు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. దీనిపై ఆమె సోషల్ మీడియాలో స్పందించారు. డైనమిక్ నేత, టెక్నాలజీపై బాగా పట్టున్న వ్యక్తి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలవడంతో సంతోషదాయకమని పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి, భారతదేశ పురోగతి పట్ల ఆయన విలువైన ఆలోచనల గురించి తెలుసుకోవడం ఈ భేటీ వెనుక ఉద్దేశమని వెల్లడించారు. యూనివర్సిటీల మధ్య ఒప్పందాలు, లోతైన సాంకేతిక పరిజ్ఞానం, గ్రీన్ ఎనర్జీ, ఆరోగ్య సేవల రంగం వంటి అంశాల్లో పరస్పర ప్రయోజనాల దిశగా బ్రిటన్-భారత్ మధ్య భాగస్వామ్యం బలోపేతం చేసుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని లిండీ కామెరాన్ వివరించారు. ఆమె తన ట్వీట్ తో పాటు సీఎం చంద్రబాబును కలిసిన ఫొటోను కూడా పంచుకున్నారు.

## రెండో రోజు కొనసాగుతున్న అసెంబ్లీ సమావేశాలు

రెండో రోజు అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవగా.. స్పీకర్ ప్రశ్నోత్తరాలు చేపట్టారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో రైల్‌పై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయణ ఈ మేరకు సమాధానం ఇచ్చారు.

2018లో మెట్రోరైల్ టెండర్‌ల వరకూ వెళ్లిపోయిందని.. అయితే విశాఖపట్నం ఓ ప్యాలెస్ కట్టుకోవడానికే పరిమితం అయ్యారని విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. కోల్‌కతాలో మొత్తం మెట్రోకు కేంద్రం నిధులు ఇచ్చిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు విభజన చట్టంలో ఉందని ఎమ్మెల్యే వెల్లడించారు. మెట్రోరైల్ ఫస్ట్ ఫేజ్‌లో మరో ఆరు కిలోమీటర్లు పెంచితే మరింత ఉపయోగం ఉంటుందని బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్ రాజు అభిప్రాయపడ్డారు.

# జడ్పీ.. సాగునీటి సలహా మండలి సమావేశాలు రద్దు

**-ఈ వారంలో రెండు ప్రభుత్వం శాఖల తీరు ప్రశ్నార్థకం**

**-ఎన్నికల కోడ్ ఉన్నా జడ్పీ ప్రత్యేక సమావేశానికి ఓకే**

**-ఆనక సమావేశం రద్దు**

**-అదే బాటలో సాగునీటి సలహా మండలి సమావేశం**

కీలక, సాధారణ నిర్ణయాలు తీసుకోవడంలో అధికారులు తడబుడుతున్నారు. జిల్లా స్థాయి సమావేశాల ఏర్పాటులో రాష్ట్రస్థాయి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయాలు తీసుకుని ఆనక నాలుక కరుచుకుని తూచ్ అంటున్నారు. జడ్పీ సమావేశం జరుగుతుందని ఉమ్మడి జిల్లా సభ్యులందరికీ వర్తమానం ఇచ్చారు. తీరా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణమంటూ సమావేశం జరిగే రోజు సడెన్‌గా రద్దు చేశారు. తర్వాత సాగునీటి సలహా మండలి సమావేశం అన్నారు. ఆనక అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున ఈ సమావేశం రద్దు అన్నారు..!

ఒక కీలక అంశంపై నిర్ణయం తీసుకోడానికి అధికారులు తడబడుతున్నారు. ముందు నిర్ణయం తీసుకుని ఆనక తూచ్ అంటున్నారు. ఈ నెల 11న జిల్లా పరిషత్ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్టు జడ్పీ సీఈవో సభ్యులందరికీ రెండు రోజులు ముందుగానే వర్తమానం పంపించారు. సోమవారం ఉదయం 9 సమావేశమని సభ్యులకు సమాచారం ఇవ్వడంతో దూర ప్రాంతాల వారంతా ఆదివారం రాత్రికి ఏలూరు చేరుకుని హొటళ్లలో బస చేశారు. తీరా సమావేశాన్ని రద్దు చేస్తున్నామంటూ అకస్మాత్తుగా ప్రకటించారు. దీంతో విసుగెత్తిన జడ్పీటీసీ సభ్యులంతా నిరసనకు దిగారు. తామంతా ఏలూరు చేరుకున్న తరువాత సమావేశం రద్దు అంటూ ఎందుకు కబురు పంపారని నిలదీశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నందున సమావేశం రద్దు చేసినట్టు సీఈవో సభ్యులకు జవాబు ఇచ్చుకోవాల్సి వచ్చింది. తాజాగా సాటునీటి సలహా మండలి సమావేశం మంగళవారం జరగబోతుం దని ముందస్తుగా ప్రకటించారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తరుణంలో సమాంతరంగా జిల్లాల్లో సమావేశం సరికాదని సాగునీటి సలహా మండలి సమావేశాన్ని రద్దు చేశారు.

కోడ్ నిబంధనలు తెలిసీ..!

వాస్తవానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఈనెల 11 నుంచి అమలులోకి వస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ముందే ప్రకటించారు. దీనికనుగుణంగా అధికారులు వ్యవహరించాలని సూచించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీపై పంచాయతీరాజ్ చట్టం అనుగుణంగా అనర్హత వేటువేయాలని వైసీపీ సభ్యులంతా పట్టుపడుతున్నారు. ప్రత్యేక సమావేశంలో ప్రస్తావించాలని ఆ పార్టీ సభ్యులు పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో ఈనెల 11న జడ్పీ సమావేశం సమాచారం విడుదల చేశారు. సమావేశం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్‌కు నివేదించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు ప్రత్యేక సమావేశం ఎలా నిర్వహిస్తారని కలెక్టర్ అధికారులను అప్రమత్తం చేశారు. దీంతో అధికారులు నాలుక కరుచు కుని సమావేశం వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. ఎన్నికల కోడ్ అమలుపై జడ్పీ అధికారులకు అవగాహన లేకపోవడం, సభ్యులే గట్టిగా నిలదీసినప్పుడు సమాధానం చెప్పలేక నీళ్లు నమలాల్సి వచ్చింది. వాస్తవానికి జిల్లా పరిషత్‌లో ఇలాంటి విషయాల్లో పరస్పరం చర్చించుకున్న తరువాతే తుది నిర్ణయానికి వస్తారు. జడ్పీ చైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా సమావేశం పెట్టాలని నిర్ణయించినప్పుడు జడ్పీలో అధికారులు ఎందు కు తడబడ్డారో, జడ్పీటీసీల ముందు ఎందుకు చులకన య్యారనేదే ప్రశ్న.

అసెంబ్లీ సమావేశాల వేళ..!

అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న వేళ జిల్లా స్థాయిలో సమావేశం నిర్వహించదలిస్తే ముందస్తుగా ఇన్‌చార్జ్ మంత్రి, జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. దీనిపై స్పష్టత వచ్చిన తరువాతే కీలక సమావేశం నిర్వహణ తప్పదనుకున్న ప్పుడు తుది నిర్ణయం తీసుకుంటారు. ఇరిగేషన్ అధికా రులు మాత్రం నేరుగా జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశాన్ని ఈ నెల 12న నిర్వహించనున్నట్లు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశానికి డెల్టా పరిధి లో ఎమ్మెల్యేలు హాజరుకావాల్సి ఉంది. ఒకవైపు అసెంబ్లీ, ఇంకోవైపు ముఖ్యమంత్రి, ఇతర మంత్రుల అధికారిక సమావేశాలకు ఎమ్మెల్యేలు హాజరుకావాల్సి వచ్చింది. దీంతో సాగునీటి సలహా మండలి సమావేశాన్ని అర్థాంత రంగా రద్దు చేయాల్సి వచ్చింది. జడ్పీ అధికారుల మాది రి ఇరిగేషన్ అధికారులు కూడా తడబడినట్టే చెబుతు న్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు ఒకటికి రెండుసార్లు మంత్రులు, ఎమ్మెల్యేల రాక అనుమతులు తీసుకుని సమావేశ తేదీలను నిర్ణయించాల్సి ఉంది. కాని జిల్లాలో అలా జరుగుతున్నట్టు కనిపించలేదు. సమావేశం నిర్వహిస్తామని ఒకసారి, రద్దు చేస్తున్నట్టు ఇంకోసారి ప్రకటించాల్సి వచ్చింది. అసెంబ్లీ సమావేశాల వేళ ముఖ్య మైన జిల్లా స్థాయి సమావేశాలు ఉంటే శని, ఆదివారాల్లో కూడా ఇంతకుముందు నిర్వహించిన దాఖలాలు లేకపో లేదు. జిల్లాలు విడిపోయిన తరువాత ఇలాంటి తడబాటు వ్యవహారాలు పునరావృతమవుతున్నట్టు కనిపిస్తుంది.

# అవినీతి అధికారి అవుట్

**-ఉషారాణిని విచారిస్తున్న త్రిసభ్య కమిటీ (ఫైల్)**



**-పూర్వ ఇన్‌చార్జి డీపీవో, డీఎల్‌డీవో ఉషారాణి సస్పెన్షన్**

**-ఉత్తర్వులు జారీచేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ**

**-గాలిలో ఉన్న ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇచ్చేందుకు గ్రీన్‌సిగ్నల్**

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 13 : జిల్లా పంచాయతీ కార్యాలయం పరిధిలో పనిచేసే ఉద్యోగుల బదిలీల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడిన పూర్వపు ఇన్‌చార్జి డీపీవో టి.ఉషారాణిని సస్పెండ్ చేస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒంగోలు డీఎల్‌డీవోగా ఉన్న ఉషారాణి ఇన్‌చార్జి డీపీవోగా ఆరునెలలు పనిచేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగుల బదిలీలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మార్గదర్శకాలు జారీ చేసింది. వాటికి అనుగుణంగా బదిలీలను చేపట్టాల్సిన ఉషారాణి ఇష్టారీతిన వ్యవహరించారు. ప్రధానంగా జిల్లా పంచాయతీ పరిధిలో పనిచేసే గ్రేడ్-5, 6(సచివాలయం) ఉద్యోగుల బదిలీల్లో అక్రమాలకు పాల్పడ్డారు. కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌కు విరుద్ధంగా బదిలీల ఉత్తర్వులు జారీచేయడంతో పెద్దఎత్తున రగడ నెలకొంది. బదిలీల్లో అక్రమాలపై 'ఆంధ్రజ్యోతి'లో వరుస కథనాలు ప్రచురితం కావడంతో కలెక్టర్ తమీమ్ అన్సారియా త్రిసభ్య కమిటీని విచారణకు ఆదేశించారు. ఎస్‌డీసీ లోకేశ్వరరావు విచారణ చేసి సమగ్ర నివేదికను కలెక్టర్‌కు అందజేశారు. పరిశీలించిన ఆమె దానిని పంచాయతీరాజ్ కమిషనర్‌కు పంపారు. దీంతో ఉషారాణిని సస్పెండ్ చేస్తూ ఆయన ఉత్తర్వులు జారీచేశారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉద్యోగుల బదిలీలు చేపట్టడంపై పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించి ఉషారాణిపై వేటు వేశారు.

## గాలిలో ఉన్న ఉద్యోగులకు ఊరట

ఉషారాణి అవినీతి, అక్రమాల కారణంగా ఎక్కడా పోస్టింగ్‌లు లభించక గాలిలో ఉన్న 56మంది ఉద్యోగులకు ఊరట కలిగేలా పంచాయతీరాజ్ కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చారు. ప్రస్తుతం గాలిలో ఉన్న సచివాలయ గ్రేడ్-5 ఉద్యోగులు ముగ్గురు, గ్రేడ్-6 ఉద్యోగులు 53 మందికి జీవో నెంబరు 11 ప్రకారం పోస్టింగ్‌లు ఇవ్వాలని ఆదేశించారు. ఆమేరకు కలెక్టర్‌కు అనుమతి ఇచ్చారు. ఇప్పటికే గాలిలో ఉన్న ఉద్యోగుల వివరాలను రూపొందించిన పంచాయతీ అధికారులు కలెక్టర్ తమీమ్ అన్సారియాకు అందజేశారు. వారికి పోస్టింగ్‌లు ఇచ్చేందుకు ఆమె ప్రొసీడింగ్స్ ఇవ్వనున్నారు. అందుకు అవసరమైన ప్రక్రియను జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకటనాయుడు బుధవారం చేపట్టారు. ఈ ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తిచేసే అవకాశం ఉంది. జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో ఆ ఉద్యోగులను నియమించనున్నారు.

# వైసీపీకి బిగ్ షాక్

లోకేశ సమక్షంలో నేడు టీడీపీలో చేరనున్న రాజీవ్ కృష్ణ

ముగ్గురు జడ్పీటీసీలు, ఒక ఎంపీపీ, పలువురు నేతలు కూడా

(రాజమహేంద్రవరం-

జిల్లాలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. ప్రముఖ పారిశ్రామికవేత్త, వైసీపీ మాజీ సలహాదారు ఎస్.రాజీవ్‌కృష్ణ తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. రెండు రోజుల క్రితం వైసీపీకి రాజీనామా చేసిన రాజీవ్‌కృష్ణ గురువారం ఉదయం అమరావతిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. ఆయనతో పాటు ముగ్గురు జడ్పీటీసీలు, ఒక ఎంపీపీ, పలువురు నేతలు టీడీపీలో చేరనున్నారు. వీరంతా ఇప్పటికే రాజధాని చేరుకున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ జిల్లా నేతలు తీవ్ర గందరగోళానికి గురయ్యారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఒకప్పుడు టీడీపీలో కింగ్ మేకర్‌గా వ్యవహరించి... 2012లో వైసీపీలో చేరిన ప్రముఖ పారిశ్రామికవేత్త పెండ్యాల కృష్ణబాబు అల్లుడు రాజీవ్‌కృష్ణ అనే సంగతి అందరికీ తెలిసిందే. పెద్ద పారిశ్రామికవేత్త అయినప్పటికీ సామాన్య కార్యకర్తలతో కూడా కలసిమెలసి ఉండే స్వభావం ఆయనది. 2014లో నిడదవోలు నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. కొద్దిరోజుల ముందే అభ్యర్థిత్వం ఖరారు కావడంతో పాటు అప్పటి టీడీపీ గాలిలో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. తర్వాత 12ఏళ్లుగా కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల పరిధిలో పార్టీకి వెన్ను దన్నుగా నిలబడ్డారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ సలహాదారుగా, అధికార ప్రతినిధిగా కూడా వ్యవహరించారు. పార్టీ శ్రేణులు, ద్వితీయ స్థాయి నేతల ఒత్తిడితో రాజీవ్‌కృష్ణ టీడీపీలో చేరడానికి నిర్ణయం తీసుకున్నారు. లోకేశతో మంతనాలు జరిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ ఆయన్ను పార్టీలో చేరాలని చేరడానికి ఆహ్వానించినట్టు సమాచారం. రాజీవ్ కృష్ణతో పాటు కొవ్వూరు, చాగల్లు, నిడదవోలు జడ్పీటీసీలు బొంత వెంకటలక్ష్మి, గారపాటి విజయదుర్గాశ్రీనివాస్, కొయ్యా సూరిబాబు, తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, తాళ్లపూడి సర్పంచ నక్కా చిట్టిబాబు, దొమ్మేరు సొసైటీ మాజీ అధ్యక్షుడు గారపాటి కృష్ణ, ధర్మవరం మాజీ సొసైటీ అధ్యక్షుడు ముళ్లపూడి కాశీవిశ్వనాథం, పశివేదల మాజీ ఉప సర్పంచ యలమాటి సత్యనారాయణ, వైసీపీ నేతలు నల్లా కిశోర్, చంద్రవరం వైసీపీ నేత బండి అశోక్‌బాబు టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. కొవ్వూరు మున్సిపల్ చైర్‌పర్సన భావన రత్నకుమారి కూడా టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. తాళ్లపూడి జడ్పీటీసీ పోసిన శ్రీలేఖ జడ్పీ వైస్ చైర్‌పర్సనగా వున్నారు. ఆమె పార్టీ మారకపోవచ్చు కానీ పలువురు జడ్పీటీసీలు టీడీపీలో చేరడంతో పాటు ఇటీవల కొందరు జడ్పీటీసీలు చైర్‌పర్సనకు వ్యతిరేకంగా ఫిర్యాదు చేశారు. దీంతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జడ్పీ చైర్మన పదవికి కూడా ఇబ్బంది కలిగే పరిస్థితి ఏర్పడింది. నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల నుంచి కూడా త్వరలో కొంతమంది రాజీవ్‌కృష్ణకు మద్దతుగా టీడీపీలో చేరతారనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో జిల్లాలో ఇప్పటికే అంతంతమాత్రంగా ఉన్న వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. రాజకీయంగా పట్టున్న కుటుంబానికి చెందిన నేత కావడం వల్ల రాజీవ్‌కృష్ణ చేరికతో టీడీపీకి బలం మరింత పెరిగినట్టేనని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

# అలాచేస్తే... ఇంటింటికి రూ.75,000

రాంచీ: సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకునే ప్రతి ఇంటికి కేంద్రం రూ.75,000 నుంచి రూ.80,000 ఇస్తుందని ప్రధాన నరేంద్ర మోదీ అన్నారు. సోలార్ ప్యానెల్స్ నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్‌కు ఎలక్ట్రిసిటీ బిల్లు ఉండదని చెప్పారు. ఇంటి అవసరాలకు మించి ఉత్పత్తయ్యే విద్యుత్‌ను ప్రభుత్వం కొనుగోలుచేస్తుందని జారా?ండ్ లో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ తెలిపారు.

## పాలకులు మీకేమిచ్చారు?

కాంగ్రెస్, ఆర్జేడీ, జేఎంఎం చాలాకాలంగా ఈ ప్రాంతాన్ని పాలిస్తున్నాయని, అయినప్పటికీ సంథాల్ పరగణకు వారు ఇచ్చినది కేవలం వలసలు, పేదరికం, నిరుద్యోగమేనని ప్రధాని విమర్శించారు. ముఖ్యమంత్రి స్వయంగా ఈ ప్రాంతం నుంచే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, కానీ ప్రజలు మాత్రం పనుల కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లిపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లకు సంబంధించి అత్యంత ప్రమాదకరమైన ఉద్దేశాలతో ఉందని ఆయన విమర్శించారు. ఆయా వర్గాల హక్కులను బలహీనపరచేందుకు, చరమగీతం పాడేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఐక్యంగా నిలవాలని కోరారు. ఒకటిగా ఉంటేనే మీరంతా సురక్షితంగా ఉంటారని, దీనిపై అప్రమత్తం చేసేందుకే తాను ఇక్కడకు వచ్చానని చెప్పారు.జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికల తొలివిడత పోలింగ్ బుధవారంనాడు జరిగింది. 43 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగగా, రెండవ విడతగా 38 నియోజకవర్గాల్లో నవంబర్ 23న పోలింగ్ జరుగుతుంది. దీంతో పోలింగ్ ముగుస్తుంది. నవంబర్ 23న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

# చిల్డ్రన్స్ డే స్పెషల్.. మీ పిల్లలను ఇలా సర్ ప్రైజ్ చేయండి..

ప్రతి సంవత్సరం నవంబర్ 14న (పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా), బాలల దినోత్సవం (బాలల దినోత్సవం 2024) దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. ఈరోజు పిల్లలకు చాలా ప్రత్యేకమైనది. ఈ సందర్భంగా పాఠశాలల్లో పలు రకాల కార్యక్రమాలు నిర్వహిస్తా్రు. అంతే కాదు ఇంట్లో కూడా మీ పిల్లలతో కొన్ని ప్రత్యేక విందులు నిర్వహించుకోండి. ఈ సందర్భంగా మీరు మీ పిల్లలకు ప్రత్యేకమైన బహుమతులు అందించండి. లేదంటే ప్రత్యేకమైన శైలిలో జరుపుకోవాలనుకుంటే కొన్ని సరదా కార్యకలాపాలను ప్లాన్ చేయండి. బాలల దినోత్సవం సందర్భంగా ఈరోజును ప్రత్యేకంగా నిర్వహించుకునేందుకు ఏం చేయవచ్చో ఇక్కడ తెలుసుకుందాం.

### థీమ్ పార్టీ

కార్టూన్, సూపర్ హీరో లేదా ప్రిన్సెస్ వంటి పిల్లలకు ఇష్టమైన థీమ్ ఆధారంగా మీరు హోమ్ పార్టీని నిర్వహించుకోవచ్చు. దీని కోసం మీరు ఇంటిని అందంగా అలంకరించండి. ప్రత్యేక దుస్తుల కోడ్‌ను ఉంచుకుని వారికి ఇష్టమైన ఆటలను ఆడండి. వారి స్నేహితులను కూడా ఆహ్వానించండి.

### పిల్లల ప్రత్యేక వంట కార్యకలాపాలు

పిల్లలు అప్పుడప్పుడు వంటగదిలో సహాయం చేయడానికి ఇష్టపడతారు. అందుచేత పిల్లలతో కలిసి ఈ రోజున వారికి ఇష్టమైన ఆహారం లేదా స్వీట్లను సిద్ధం చేయండి. పిజ్జా, శాండ్‌విచ్‌లు లేదా చాక్లెట్ బుట్టకేక్‌ల వంటి సులభమైన వంటకాలను సిద్ధం చేయండి. ఇది సరదాగా ఉండటమే కాదు. వంటగది గురించి కొత్త విషయాలను తెలుసుకునే అవకాశం కూడా వారికి లభిస్తుంది.

### ఆర్ట్ వర్క్

మీ పిల్లలకు క్రాఫ్ట్ ఆర్ట్ అంటే ఇష్టమైతే మీరు ఇంట్లోనే ఆహ్లాదకరమైన కార్యకలాపాలను చేయవచ్చు. అందులో ఆర్ట్ క్రాఫ్ట్ మొదలైనవి చేయవచ్చు. ఈ పద్ధతి పిల్లలలో సృజనాత్మకతను కూడా ప్రోత్సహిస్తుంది.

### మూవీ ప్లాన్

మీ పిల్లలకి ఇష్టమైన యానిమేషన్ లేదా ఫ్యామిలీ మూవీని చూసేందుకు ప్లాన్ చేయండి. మొత్తం కుటుంబంతో కలిసి చూడటానికి మీరు ఈ రోజున సినిమా హాల్‌కి కూడా వెళ్లవచ్చు. లేదంటే ఇంట్లోనే థియేటర్ వాతావరణాన్ని ఏర్పాటు చేయండి.

### గేమ్ ప్లాన్

మీరు మ్యూజికల్ చైర్స్, ట్రెజర్ హంట్ లేదా లూడో, క్యారమ్ వంటి బోర్డ్ గేమ్‌లు వంటి కొన్ని సరదా గేమ్‌లను ఇంటి లోపల లేదా గార్డెన్‌లో నిర్వహించవచ్చు. ఇది మొత్తం కుటుంబాన్ని ఒకచోట చేర్చుతుంది. పిల్లలు కూడా చాలా సరదాగా ఉంటారు.

### ఆశ్చర్యకరమైన పిక్నిక్

పిల్లలు పిక్నిక్‌లను ఇష్టపడతారు. పిల్లల కోసం పిక్నిక్ ప్లాన్ చేసి టెంట్లు, ఆహారం మొదలైన ఏర్పాట్లు చేయాలి. మీరు ఎక్కడో ఒక థీమ్ పార్కుకు కూడా వెళ్లవచ్చు.

బాలల దినోత్సవం రోజున పిల్లలతో గడపడం వల్ల వారి సంతోషం అనేక రెట్లు పెరుగుతుంది. ఆహ్లాదకరమైన కార్యకలాపాల ద్వారా మీరు ఈ ప్రత్యేకమైన రోజును గుర్తుండిపోయేలా చేయడమే కాకుండా మీ పిల్లలతో మీ సంబంధాన్ని కూడా బలోపేతం చేసుకోవచ్చు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష్మీనారాయణ పూజ



అక్షర విజేత దేవరపల్లి

దేవరపల్లి గ్రామంలో వేంచేసి ఉన్నయువంటి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం క్షీరాబ్ధి ద్వాదశి సందర్భంగా తులసీ ధాత్రి సమేత లక్ష్మి నారాయణ పూజ వైభవంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త అంబటి శ్రీనివాస్ మరియు భక్తులు పాల్గొన్నారు.

## తాటియకులాగూడెం లో గుడ్ల. రాంబాబు ఆధ్వర్యంలో బిజెపి క్రియాశీల సభ్యత్వాలు



అక్షర విజేత జీలుగుమిల్లి

తాటియకులాగూడెం లో భారతీయ జనతా పార్టీ మండల క్రియాశీలక సభ్యత్వాలు గుడ్ల. రాంబాబు ఆధ్వర్యంలో గ్రామముంతా తిరుగుతూ సభ్యత్వాలు చేయడం జరిగింది ప్రజలు మోడీ పాలనా గుర్తు చేసుకుంటూ ఎన్నో అబివృధి కార్యక్రమాలు చేస్తున్నారు అంటూ పలువురు హర్షం వ్యక్తం చేశారు కేసుబోయినా. బాబీ. బోగి సురేష్ నాగుల వెంకటేష్.తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## తాండవ నదిలో ఇసుక తవ్వకానికి వెళ్లిన వ్యక్తి మరణం..

అక్షర విజేత కోటనందూరు.



కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, బొద్దవరం గ్రామంలో ఉదయం 6 గంటల 30 నిమిషాల సమయంలో తాండవ నదిలో ఇసుక నిమిత్తం ఎద్లు బండిపై వెళ్ళగా ఎడ్ల బండితో సహా నీటిలో మునగడంతో కొత్తపల్లి అప్పలనాయుడు(40) అనే యువకుడు బుధవారం మృతి చెందాడు. ఉదయం 10 గంటల సమయంలో గ్రామస్తులు సహకారంతో మృతదేహాన్ని వెలికితీశారు. పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రికి మృతదేహాన్ని పంపించామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోట నందూరు ఎస్సై టి రామకృష్ణ తెలియజేశారు. మృతుడు అప్పలనాయుడుకు వివాహమై ఇద్దరు పిల్లలు, మృతుడి ఇసుక కోసమని వెళ్లి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శోక సముద్రంలో మునిగిపోయారు.

## వికసిత్ భారత్ నిర్మాణంలో సహకార సంఘాలు ముఖ్యపాత్ర పోషించాలి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి...



అక్షరవిజేత,భీమవరం:

బుధవారం స్థానిక కలెక్టరేటు జిల్లా ఛాంబర్ నందు రాష్ట్ర సహకార యూనియన్ 71వ అఖిల భారత సహకార వారోత్సవాల గోడ పత్రికను జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వికసి భారత నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర కీలకమన్నారు. నవంబరు 14 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు జిల్లాలో సహకార సంఘాల వారోత్సవాలు ఘనంగా జరిగేలా చూడాలన్నారు. నవంబరు 14 వ తేదీన సహకార మంత్రిత్వ శాఖ యొక్క క్రొత్త కార్యక్రమాల ద్వారా సహకార ఉద్యమంలో బలోపేతం చేయడం,15వ తేదీన సహకార సంఘాలలో నూతన ఆవిష్కరణలు, సాంకేతిక మరియు సుపరిపాలన, 16వ తేదీ వ్యవస్థాపకత ఉపాధి కల్పన మరియు నైపుణ్య అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాల పాత్ర, 17 వ తేదీ సహకార సంస్థల వ్యాపార ప్రయోజిత సంస్థలుగా రూపాంతరం, 18వ తేదీ సహకార సంఘాల మధ్య సహకారాన్ని పెంపొందించుట, 19 వ తేదీ మహిళలు యువత మరియు బలహీన వర్గాల కొరకు సహకార సంఘాలు, 20వ తేదీ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో మరియు మెరుగైన ప్రపంచ నిర్మాణంలో సహకార సంస్థల పాత్ర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుం దని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి తెలిపారు.ఈ సందర్భంలో డిసివో యం.నాగరాజు, డిఎల్ సివో కె.వెంకటేశ్వరరావు, అసిస్టెంటు రిజిస్ట్రార్లు పి.రాందాసు, ఇ.పూర్ణచంద్రరావు, సిబ్బంది ఎన్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి సహకారం అందించడం గొప్ప విశేషం...

### -ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా ఆటో యూనియన్ నాయకుడు రవికుమార్ కుటుంబ సభ్యులకు రూ 78 వేలు సహకారం అందజేత...

అక్షరవిజేత,భీమవరం :

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవత్వమని, తోటి మిత్రుని కుటుంబానికి మేము ఉన్నమంటూ ఆటో యూనియన్ నాయకులు స్పందించి సహకారం చేయడం గొప్ప విశేషమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. చైతన్య ఆటో యూనియన్ సభ్యులైన కోరిబిల్లి రవికుమార్ ఇటీవలే మరణించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు చైతన్య ఆటో ఓనర్స్ అండ్ వర్కర్స్ సభ్యులు కలిసి రూ 78 వేలు సహాయాన్ని ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా రెడ్డి సత్తిబాబు ఆధ్వర్యంలో అందించారు. ఆటో యూనియన్ సభ్యులు కలిసి కట్టుగా తోటివారిని ఆదుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. అనంతరం రవికుమార్ కుటుంబ



సభ్యులకు రూ 78 వేలు సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ చెన్నంశెట్టి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ జయకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్కా శ్రీనివాస్ రావు, కన్వీనర్ బి కోటేశ్వర రావు, పంతకానీ రఘుపతి, టీడీపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం...





### -మదర్ విద్యా సంస్థలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు.....

అక్షర విజేత కోటనందూరు.





కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం కోటనందూరు మదర్ విద్యాసంస్థల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా బుధవారం జరిగినవి. చైర్మన్ పెనుముచ్చు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు స్వాగత గీతం తో ప్రారంభమైనవి. భారత తొలి ప్రధాని స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన అనంతరం, జ్యోతి ప్రజ్వలన కావించి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగేశ్వరావు మాట్లాడుతూ మదర్ విద్యాసంస్థల్లో వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకొస్తామని, డిజిటల్ తరగతులు విధానాన్ని అమలు చేయడానికి ఇప్పటికే లీడ్ సంస్థ తో ఒప్పందం చేసుకున్నామని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, నెహ్రూ జయంతిని బాలల దినోత్సవం గా జరుపుకోవడానికి ఆయనకు పిల్లల పట్ల ఉన్న అనుబంధాన్ని గుర్తుచేస్తూ దేశవ్యాప్తంగా బాలల దినోత్సవం జరుపుకుంటారని అన్నారు. అనంతరం క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పెనుముచ్చు సాయి ఆనంద్, కాలేజీ ప్రిన్సిపాల్ కెవిఆర్కే రాజు, హెడ్ మాస్టర్ కే నాగేశ్వరరావు, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు



తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన బైబిల్ మిషన్ రెండవ రాకడ పండుగల ఉజ్జీవ సభలు





అక్షరవిజేత, శ్రీశైలం ప్రాజెక్ట్ :

శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామంలో బైబిల్ మిషన్ మహిమ ఆలయం చర్చి పాస్టర్ అరే.ప్రసాదురావువారిఆధ్వర్యంలో యం.దేవదాసుఅయ్యవారికి దేవుడు బయలు పరిచిన బైబిల్ మిషన్ వారు నిర్వహించిన రెండవ రాకడ పండుగల ఉజ్జీవసభలు సోమవారం,మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఏసుక్రీస్తు ప్రపంచంలోని పాపులను రక్షించడానికి భూమిపై పుట్టిన దేవుడని బైబిల్ మిషన్ మహిమ ఆలయం చర్చి పాస్టర్.ఆరే.ప్రసాదురావు పేర్కొన్నారు. వాక్యానంతరం రెండు రోజులు పాటు ప్రేమ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవ,క్రీస్తు మూర్తి,రెవ. ఇస్సాకు,రేవ.దేవరాజు,సిస్టర్ సుమతి, రెవ.ప్రవీన్,పాస్టర్ ఆరోహణ కుమార్, పాస్టర్ ఇశ్రాయేలు,పాస్టర్ శాంతి రాజు,పాస్టర్ ప్రసన్న,పాస్టర్.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా రెచ్చిపోతున్న మద్యం బెల్ట్ షాపులు

### -ఎక్సైజ్ అధికారులు మూడు బెల్ట్ షాపులపై దాడి -33 మద్యం బాటిల్స్ స్వాధీనం ముగ్గురిపై కేసు నమోదు





అక్షర విజేత ఆలమూరు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం

ఆలమూరు మండలంలో అనధికారికంగా నిర్వహిస్తున్న మూడు బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 33 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకుని ముగ్గురిపై కేసు నమోదు చేశారు. అమలాపురం ఏఈఎస్ అమర్ బాబు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది నిర్వహించిన దాడుల్లో ఆలమూరు మండలం చెముదు లంక గ్రామంలో నాగిరెడ్డి వెంకటేశ్వరరావు నిర్వహిస్తున్న బెల్ట్ షాపులు పై దాడి చేసి 18 బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఆలమూరు ఎక్సైజ్ సీఐ ఐడి నాగేశ్వరరావు తెలిపారు. అలాగే బడుగు వన లంకలో బోడపాటి పెంటయ్య నిర్వహిస్తున్న బెల్ షాప్ వద్ద ఎనిమిది బాటిల్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఆలమూరు ఎక్సైజ్ సిబ్బంది ఆధ్వర్యంలో కొత్తూరు సెంటర్ వద్ద ల వీరభద్రరావు దగ్గర నుంచి ఏడు బాటిల్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. మండపేట మండలం చిన్న ద్వారపూడి లో నాటు సారా బట్టి నిర్వహిస్తున్న ట్లు సమాచారం మేరకు దాడి చేసి 400 లీటర్లు బెల్లపువ్వటను ధ్వంసం చేసినట్లు ఈ కేసులో కాంద్రేగుల శ్రీనివాస్ పై కేసు నమోదు చేసినట్లు సీఐ నాగేశ్వరరావు తెలిపారు.

# కుటమి ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ గా శాసన సభ్యురాలు దివ్య నియమికం...

**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం ప్రభుత్వ విప్ గా యనమల దివ్య నియామకాన్ని తుని ప్రజానీకం ముక్తకంఠంతో స్వాగతించింది. పొలిటికల్ ఎంట్రీ తోనే తండ్రికి తగ్గ తనయురాలుగా దివ్యమ్మ మేధాసంపతిని పసిగట్టిన నియోజకవర్గ ప్రజలు సరైన సమయానికి సరైన నాయకురాలుగా ప్రజా దీవెనలు అందుకున్న యనమల దివ్య ప్రభుత్వ విప్ పదవికి ఎంపిక చేయడం సరైన నిర్ణయమని తుని కూటమి నేతలు సర్కార్ పై ప్రశంసల వర్షం కురిపించారు. విప్ పదవికి దివ్య ఎంపికయిన శుభ వేళ తుని కూటమి నేతలు సంబరాలు జరుపుకున్నారు. తేటగుంట క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు అధ్యక్షతన సీనియర్ నేత యనమల రాజేష్ ఆధ్వర్యంలో సెలబ్రేషన్ నిరాడంబరంగా జరిగాయి. కేక్ కట్ చేసి అందరికి పంచారు. యనమల పాలన పునరావృతమైందని. దివ్యమ్మ విజయంతో వరస విజయాలు అప్రతిహతంగా కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, ఇనుగంటి సత్యనారాయణ, కుసుమంచి శోభారాణి సత్యనారాయణ,మల్ల గణేష్, దంతులూరి శ్రీనివాసరాజు,గాడి రాజబాబు, చొక్కా అప్పారావు, కొయ్య శ్రీను, రామచంద్ర రాజు,దంతులూరి చిరంజీవి రాజు కొయ్య కేశవ్,కొయ్య సూరిబాబు, అడిగర్ల నర్సింహమూర్తి,అంకంరెడ్డి రమేష్, వెలగా వెంకట కృష్ణారావు, పప్పు నవీన్ బోడపాటి సత్యనారాయణ , దూలం మురళి,బంటుపల్లి అన్వేష్, పోలిశెట్టి రామలింగేశ్వర రావు,అప్పన రమేష్, షేక్ నవాబ్ జానీ,జక్కాన రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.





# అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరణ





**అక్షర విజేత మంగళగిరి...!**

ఆంధ్ర ప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు మంగళగిరి రాష్ట్ర అటవీ శాఖ కార్యాలయంలో పదవీ బాధ్యతలు బుధవారం సాయంత్రం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించటం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ విద్యాశాఖ మంత్రి స్థానిక శాసనసభ్యులు, నారా లోకేష్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. పర్యావరణం అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ప్రాణమని, అలాంటి శాఖకు చైర్మన్ గా చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. చైర్మన్గా పదవీ బాధ్యతలు స్వీకరించిన రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావును పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు...

## సేంద్రియ వ్యవసాయంతో పంటలు అధిక లాభాలు..

# మండల వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్.

**అక్షర విజేత కోటనందూరు.**





కాకినాడ జిల్లా,కోటనందూరు మండలంలో కే కొట్టం మరియు అల్లిపూడి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించడం జరిగింది. గ్రామ సభ అనంతరం ఆయా రెవిన్యూ గ్రామలలో వరి పంటలను పరిశీలించిన, ప్రకృతి వ్యవసాయం లో పుల్లటి మజ్జిగ ఇంగువ కలిపి దోమకు వడ తెగలకు పిచికారి చేయించడం జరిగింది అలాగే ఘనజీవామృతం తయారీ కూడా తయారు చేయించడం కూడా జరిగింది రాబోయే రోజుల్లో ఎరువులు ,పురుగు మందులు వాడకం వల్ల భూమి నిస్సారాన్ని కోల్పోయి ఉండడం వల్ల, పచ్చి రొట్టె ఎరువులు ప్రకృతి వ్యవసాయంతో భూమికి సార్వత్వం పెంచి ఆరోగ్యకరమైన పంటను పండించుకునే విధంగా రాబోయే రోజుల్లో రూపకల్పన చెందుతుందని, అలాగే రైతులందరూ కూడా ఈ పద్ధతిని అవలంబించాలని వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమారి బీహెచ్ఏ అపర్ణ ,రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు జమ అయ్యేందుకు ఎన్.పి.సి.ఐ లింకును వారి బ్యాంకు ఖాతాలకు అనుసంధానం అయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలి... జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...

**అక్షరవిజేత,భీమవరం:**

బుధవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని అందరు మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వార్డు అడ్మిన్ సెక్రటరీలతో గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వివిధ రకాల ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అవ్వాలంటే ఎన్ పి సి ఐ బ్యాంక్ ఖాతాకు అనుసంధానం చేయాల్సివుందని, ఇందుకు జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. జిల్లాలో బ్యాంకు లింకుకాని ఖాతాలు రెండు లక్షల 50 వేలు పైచిలుకు ఉన్నవని అన్నారు. బ్యాంకు ఆకౌంటు ఉన్న ప్రతి ఒక్కరు బ్యాంకు మేనేజర్ వద్దకు వెళ్లి ఎన్.పి.సి.ఐ బ్యాంకు లింకు అనుసంధానం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని స్థానిక పోస్ట్ ఆఫీసు ద్వారా కూడా లింకును అనుసంధానం చేసుకోవచ్చున్నారు. జిల్లాలోని గృహములు ఇంకా జియోట్యాగ్ పూర్తికానివి రెండు, మూడు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నరసాపురం, ఆకివీడు, కాళ్ల, పోడూరు, ఆచంట, పాలకోడేరు, వీరవాసరం, పాలకొల్లు అర్బన్, పెనుగొండ, తదితరు మండలాలు చాలా తక్కువ శాతం చేయటం జరిగిందని మూడు రోజుల్లో పూర్తి చేసి నివేదికను అందజేయాలని అన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో టాయిలెట్స్ టిఎంఎఫ్ రిపోర్ట్ తో ఐఎంఎంఎస్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. జిల్లాలోని 90 చోట్ల మున్సిపాలిటీలు, మండలాలు ఆధార్ తప్పిదాలు ఉన్న విద్యార్థులకు ఆపార్





రిజిస్ట్రేషన్ ప్రతి విద్యార్థికి ఉండాలని, తప్పుల సవరణ చేయడం కోసం ఈ నెల 12 నుండి 28వ తేదీ వరకు ప్రభుత్వం నుండి ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహణకు అనుమతి తీసుకోవడం జరిగిందని అన్నారు. ఎంతమంది పిల్లలు ఉన్నది గుర్తించి సవరణ చేయాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది హాజరు 70 శాతం మాత్రమే నమోదు అవుతుందని, తప్పనిసరిగా నూరు శాతం నమోదు అయ్యేలా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. ఈ గూగుల్ మీట్ లో జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ వైబ్స్ ప్రైవేట్ థియేటర్ ఐస్ క్రీమ్ పార్లర్ని ప్రారంభిం చిన ఎమ్మెల్యే.. బొమ్మిడి నాయకర్...



**అక్షరవిజేత,నరసాపురం:**

నరసాపురం పట్టణం,పార్టీ వైబ్స్ ప్రైవేట్ థియేటర్ ఐస్ క్రీమ్ పార్లర్ని నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లా డుతూమెట్రో సిటీల్లో ఒకటిగా నరసాపురం నుచేసుకుందాం శరవేగంగా అభివృద్ధి చెందు తున్న నరసాపురం లో ఇటువంటివి సంస్థలు రావడంతో మరింత అభివృద్ధి కనిపిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో నరసాపురం టీడీపీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు , జనసేనా రాష్ట్ర కార్యదర్శి చాగంటి చిన్న , కొత్తపల్లి జానకిరామ్ ,కొత్తపల్లి నాని మరియు కూటమి నాయకులు కార్యకర్తలు వీరమహిళలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలి.. ప్రజలకు మేలైన సర్వీసులను అందజేయాలి..





-అన్ని ప్రభుత్వ శాఖలు ప్రజల్లో మంచి గుర్తింపు పొందాలి...
-విధులు యందు నిర్లక్ష్యం, నగదు వసూలు వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు...
-జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...
-ప్రభుత్వ శాఖలు పనితీరును మెరుగుపరచుకోవడం తోపాటు, ప్రజల్లో మంచి గుర్తింపు వచ్చేలా మెరుగైన సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు...

**అక్షరవిజేత,పాలకోడేరు:**

బుధవారం పాలకోడేరు మండ లం తాహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల వస్తున్న ఆరోపణలను దృష్టిలో ఉంచుకొని తనిఖీ సందర్భంలో ఉద్యోగులందర్నీ వివిధ అంశాలపై ప్రశ్నించి పలు ఆదేశాలను జారీ చేశారు. ముఖ్యంగా మండలంలో చేపట్టిన సర్వేలకు సంబంధిం చిన రికార్డులను, పిజిఆర్ఎస్ దరఖాస్తులను, పన్నులు వసూలు రిజిస్టర్లు, వివిధ అనుమతులు సంబంధించిన ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సిబ్బందితో మాట్లాడుతూ అవినీతి ఆరోపణలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, చర్యలు తీవ్రంగా ఉంటాయని గట్టిగా హెచ్చరించారు. ప్రతి ఒక్కరి పనితీరు మార్చుకోవాలని, నగదు వసూలు ఫిర్యాదులు అనేవి ఎక్కడ వినిపించకూడదన్నారు. ఇటువంటి చర్యలు ఏ ఒక్కరు చేసిన జిల్లా యంత్రాంగం మొత్తానికి చెడ్డ పేరు వస్తుందని, దీనితో జిల్లా ప్రగతి కుంటుపడుతుందన్నారు. కార్యాలయ పనివేళలను కచ్చితంగా పాటించాలని, అత్యవసర సమయంలో పని వేళలతో నిమిత్తం లేకుండా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ శాఖల పనితీరు ప్రజలలో గౌరవం పెంపొందించుకొనేలా ఉండాలే తప్ప, హేళనగా మాట్లాడుకునే రీతిలో ఉండకూడదని హితవు పలికారు. వివిధ ప్రభుత్వ శాఖలపై ఆరోపణలు రావడం సరైనది కాదని, ప్రజల సంక్షేమంపై, జిల్లా అభివృద్ధిపై దృష్టి పెట్టి పనిచేయాలని జిల్లా కలెక్టర్ హెచ్చరించారుతనిఖీల సందర్భంలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, మండ ల తాహాసిల్దార్ ఎన్.బి విజయ లక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా జ్యుడీషియల్ కోర్టులలో 09 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల .



### -2024 నవంబరు 25 ధరఖాస్తుల స్వీకరణకు చివరితేదీ...
### -గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ జడ్జి సి.పురుషోత్తమ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ...

**అక్షరవిజేత,భీమవరం:**

పశ్చిమ గోదావరి జిల్లా ప్రిన్సిపల్ జిల్లాకోర్టు పరిధిలోని తొమ్మిది కోర్టులలో జ్యూడిషియల్ మేజిస్ట్రేటు పోస్టుల భర్తీకి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ జడ్జి సి. పురుషోత్తమకుమార్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏలూరు కోర్టు నందు ఫస్ట్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ - 1 పోస్టు, ఏలూరు కోర్టు నందు సెకండ్ సోషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్-1 పోస్టు, కొవ్వూరు ఫస్ట్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ - 1 పోస్టు, కొవ్వూరు సెకండ్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ - 1 పోస్టు, తణుకు ఫస్ట్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ - 1 పోస్టు, తాడేపల్లిగూడెం సెకండ్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ - 1 పోస్టు, నరసాపురం సెకండ్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ - 1 పోస్టు,పాలకొల్లు సెకండ్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ - 1 పోస్టు,జంగారెడ్డిగూడెం సెకండ్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ - 1 పోస్టులను భర్తీచేసేందుకు నవంబరు 25వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ధిష్ట ప్రొఫార్మాతో కూడిన ధరఖాస్తును పూర్తిచేసి, సంబంధిత నకళ్లను గెజిటెడ్ అధికారితో ధ్రువీకరించాలని, పాసు పోర్టు సైజు ఫొటోలను మూడు సెట్లలో సమర్పించాలని పేర్కొన్నారు. సంబంధిత పూర్తి వివరాలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ కోర్టు నోటీసు బోర్డులోను, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ కోర్టు వెబ్ సైట్ లోను అందుబాటులో ఉంటాయని తెలిపారు. అదే విధంగా జిల్లాలోని అన్ని సెంకండు క్లాసు ప్రత్యేక జ్యూడిషియల్ మేజిస్ట్రేటు కోర్టుల్లో, బార్ అసోషియేషన్ నోటీసు బోర్డులోను సంబంధిత నోటిఫికేషన్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ నెల 25వ తేదీ సాయంత్రం 5:00 గంటలు సమయం దాటిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకోబడదని ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తి సి.పురుషోత్తమ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.



## హైవేల విస్తరణకు కేంద్రం ఓకే !



ఏపీకి కేంద్రం మరో గుడ్ న్యూస్ చెప్పింది. రాజమండ్రి-అనకాపల్లి, రాయచోటి-కడప జాతీయ రహదారుల విస్తరణకు పంపిన ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ మేరకు బీజేపీ ఎంపీ డా.సీఎం రమేష్ తెలిపారు.జాతీయ రహదారి 16 పరిధిలోని అనకాపల్లి-అన్నవరం-దివాన్ చెరువు సెక్షన్లో నాలుగు వరుసల రహదారిని ఆరు వరుసల రహదారిగా విస్తరణకు డీపీఆర్ కన్సల్టెంట్ కు అందజేశారని, అదేవిధంగా జతీయ రహదారి 40లో రాయచోటి-కడప సెక్షన్లో నాలుగు వరుసల రహదారి టన్నెల్ నిర్మాణం ఈ ఏడాది వార్షిక ప్రణాళికలో చేర్చినట్లు కేంద్రం తెలిపిందని సీఎం రమేష్ అన్నారు.టన్నెల్ నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు అవసరం ఉన్నందున, అటవీ శాఖ నుంచి అలైన్మెంట్ అనుమతులు వచ్చిన తరువాత టన్నెల్ తో పాటు నాలుగు వరుసల రహదారి నిర్మాణ ప్రతిపాదనలు చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తన లేఖలో పేర్కొన్నారని ఎంపీ సీఎం రమేష్ తెలియజేశారు.

### బందెలదొడ్డిని ఆక్రమించిన పంచాయతీ పాలకవర్గ సభ్యుడు
# పట్టించుకోని అధికారులు మండిపడుతున్న గిరిజనులు

**అక్షర విజేత అరకులోయ.**

ఆరుగాలం రైతులు కాయకష్టం చేసి పండించే పంట పొలాలను నాశనం చేసే వివిధ పశువులను బందెల దొడ్డిలో బంధించి జరిమానా వేయడం కోసం దశాబ్దాల కాలంగా అరకులోయ హై స్కూల్ రోడ్డులో ఉన్న పెద్దలబుడు పంచాయతీ బందెలదొడ్డి పాలకుల ఆక్రమణలకు గురి అవుతుంది.ఎన్నో దశాబ్దాల కాలంగా అరకులోయ పట్టణంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల ఎదురుగా పంచాయతీకి చెందిన బందెలదొడ్డి నిర్వహణలో ఉంది.అయితే గత కొన్నేళ్లుగా ఈ బందెల దొడ్డి నిర్వహణ నిరుపయోగంగా మారింది. పంచాయతీ పాలకులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో బందెలదొడ్డి స్థలంపై అక్రమార్కుల కన్ను పడింది.కంచె చేను మేసే విధంగా పంచాయితీ బందెలదొడ్డి స్థలాన్ని పరిరక్షించవలసి ఉండగా అందుకు విరుద్ధంగా పెదలబుడు పంచాయతీకి చెందిన కొంతమంది పాలకవర్గ సభ్యులు దర్జాగా ఆక్రమించి ఇష్టారాజ్యంగా అక్రమ భవన నిర్మాణ పనులు చేపడుతుండడం ఈ ప్రాంత ప్రజలను విస్మయానికి గురిచేస్తుంది.వాస్తవానికి గత ఐదు దశాబ్దాలకు పైగానే ఈ బందెలదొడ్డి పంచాయతీ నిర్వహణలో ఉంది.ఎవరు కూడా దీన్ని ఆక్రమించే సాహసం చేయలేదు అయితే గత పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన కొంతమంది వార్డు సభ్యులు సర్పంచ్ అండదండలతో బందెలదొడ్డి స్థలాన్ని దర్జాగా ఆక్రమించి యదా లాభంగా భవన నిర్మాణ పనులు





చేపడుతూ అధికారులకే సవాల్ విసురుతున్నారని ఈ ప్రాంత ప్రజలు చెప్పుకుంటున్నారు. వడ్డించేవాడు మనవాడైతే చివరి బంతేలో కూర్చున్న పంచభక్ష పరవన్నాలు తినవచ్చు అన్న చందంగా ప్రస్తుత పంచాయితీ వర్గాల సభ్యుల పరిస్థితి తయారయింది.సర్పంచే పుష్కలంగా అండ దండాలు అందించడం అధికారులు మౌనంగా ఉండి పోవడం, పాలకవర్గ సభ్యులకు వరంగా మారింది దీన్నే ఆసరాగా చేసుకొని అడ్డు అదుపు లేకుండా బందెల దొడ్డి స్థలంలో ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు చేపడుతూ ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తున్నారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ,ఐటీడీఏ అధికారులు ఎందుకు మౌనంగా ఉండిపోతున్నారని ఈ ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కంచెచేను మేసేవిధంగా బందెలదొడ్డి స్థలాన్ని పరిరక్షించకపోగా ఆ స్థలాన్ని దర్జాగా ఆక్రమించి కట్టడాలు నిర్మించడం ఎంతవరకు సభమని ఆదివాసి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, పాడేరు ఐటిడిఎ పీవో అభిషేక్, స్పందించి తక్షణమే పెదలబడు మేజర్ పంచాయతీకి చెందిన బందెల దొడ్డి ఆక్రమిత స్థలంలో అక్రమ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు అలాగే పట్టణంలో మరి ఎక్కడ బందెల దొడ్డి లేదని ఉన్న ఒకే ఒక్క బందెల దొడ్డి స్థలం పాలకుల ఆక్రమణలకు గురి కావడంతో పశువులను ఇతర పశుసంపదను ఎక్కడ బంధించాలో తెలియని పరిస్థితి ఇక్కడ నెలకొందని దీనిపై అధికారులు తక్షణమే దృష్టి సారించాలని పెదలబుడు మేజర్ పంచాయతీ ప్రజలతోపాటు అరకులోయ మండల గిరిజనులు కూడా విజ్ఞప్తి చేస్తున్నారు.

### విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కలిసిన
# మంత్రాలయం తెదేపా ఇంచార్జ్ఎన్.రాఘవేంద్ర రెడ్డి





**అక్షర విజేత మంత్రాలయం,**

మంత్రాలయం నియోజకవర్గంలో ఉన్న సమస్యల గురించి వివరించి అలాగే ఆగిపోయిన, చేయవల్సిన పలు విధాలా అభివృద్ధి పనుల గురించి విద్య మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తన లెటర్ ప్యాడ్ ద్వారా తెలిపిన మన మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి. ఈ కార్యక్రమంలో మంత్రాలయం తెలుగుదేశం పార్టీ నవయువ నాయకులు ఎన్.రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

### ఎటు పోతుంది బాల్యం - పాశ్చాత్య సంస్కృతికి బానిసలై.
# బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

**అక్షర విజేత / బుట్టాయిగూడెం.**

నేటి బాలలే రేపటి పౌరులు అనే పదానికి అర్థం లేకుండా చేస్తున్నారు నేటి బాలలు. చిన్నప్పటినుంచే లక్ష్యాలను నిర్దేశించుకుని గమ్యానికి బాటలు వేసుకునే తరుణంలో పిల్లలు పెడదారి పడుతున్నారు. సమాజానికి ఉపయోగ పడవలసిన వాళ్లు మత్తు పదార్థాలకు బానిసలై సంఘవిద్రోహ శక్తులుగా మారుతున్నారు. ఆరు ( తరగతి ) దాటకుండానే బీరు కొడుతున్నాడు , నైన్త్ చదువుతూనే 90 (ఎం ఎల్) వేస్తున్నాడు. పది అవ్వకుండానే ఫుల్ లాగించేస్తున్నాడు. బంగారు భవిష్యత్తు ఉన్న నేటి బాలలు పాశ్చాత్య సంస్కృతికి బానిసలై మధ్యలోనే వారి జీవితాన్ని బూడిదపాలు చేసుకుంటున్నారు. బాగా చదువుకుని విదేశాలలో ఉద్యోగం చేయాల్సిన వాళ్లు విలాసాలకు అలవాటు పడి ఊళ్ళల్లోనే కూలీలుగా మారుతున్నారు. పుస్తకాలు తీసుకొని చదవాల్సిన వయస్సులో ఫేస్ బుక్ లో రోజంతా బిజీగా గడుపుతున్నారు. లోపం ఎక్కడ ఉంది అని విశ్లేషించగా





### కనిపించిన కొన్ని విషయాలు...

మొక్కై వంగనప్పుడు మానై వంగునా అనే సామెత గుర్తొస్తుంది. చిన్నప్పటి నుంచి విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువు కబంధ హస్తాలను రూల్స్ మరియు సెక్షన్ల పేరుతో కట్టిపడేశారు. తప్పు చేస్తే దండించాల్సిన గురువు కాళ్లకు కళ్లెం వేయడంతో ఇది తప్పు అని చెప్పే నాధుడే నేటి బాలలకు కరువైనారు. ప్రభుత్వ పాఠశాలలలో అర్హత గల ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ విద్యార్థులను దండించడానికి , కొట్టడానికి వీలు లేదు. కానీ కార్పొరేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు డబ్బులు ఇచ్చి మరి






కొట్టమని , మార్కులు బాగా రాకపోతే మీదే బాధ్యత అని చెబుతారు. వేలకు వేలు ఫీజులు కట్టి మరీ తమ బిడ్డలను క్రమశిక్షణలో ఉంచడానికి మరియు ఉన్నత చదువుల కోసం తల్లిదండ్రులు తమ యొక్క ఆదాయాన్ని మరియు శ్రమను ధార పోస్తున్నారు. ఇక్కడ విచిత్రం ఏమిటంటే ఉచితంగా ఫీజులు కట్టకుండా చదువు చెప్పే ప్రభుత్వ ఉపాధ్యాయుల కంటే డబ్బులు ఇచ్చి దండించమనే కార్పొరేట్ ఉపాధ్యాయులకే విలువ ఎక్కువ. గమనించిన రెండో విషయం ఏమిటంటే తల్లిదండ్రుల అతిగారాబం. వంశోద్ధారకుడు అని , కొడుకు ఉంటే చేదోడు - వాదోడుగా ఉంటాడని భావించి, కుమారునికి కష్టం తెలియకుండా పెంచడం. పులిని చూసి నక్క వాత పెట్టుకుంది అన్న చందాన ఒకరిని చూసి మరొకరు తమ పిల్లలకు ఖరీదైన బైకులు మరియు సెల్ ఫోన్లు ఇస్తున్నారు. సెల్ ఫోన్లకు అయ్యే రీఛార్జ్ లు మరియు బైక్ లకు అయ్యే పెట్రోల్ కు సైతం తల్లిదండ్రులే డబ్బులు ఇవ్వడం గమనార్హం . కనీసం పాకెట్ మనీ కోసం తమ పిల్లలను కష్టపెట్టడానికి ఇష్టపడని తల్లిదండ్రులు ఉండగా పిల్లలకు ఎలా ఆర్థిక క్రమశిక్షణ వస్తుంది అని మేధావులు మరియు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అబద్ధాల పాలన ప్రజల నయవంచన

**ఇదీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరు**
**అన్నివర్గాలకు సీఎం రేవంత్ వెన్నుపోటు**
**ముంబయిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం**



**, ముంబయి :**

తెలంగాణలో ఏడాదిగా ప్రభుత్వం నడుపుతున్న కాంగ్రెస్ పార్టీ పచ్చి అబద్ధాలతో నిత్యం ప్రజలను మోసం చేస్తోందని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం ముంబయిలో ఎన్నికల ప్రచారం సందర్భంగా మీడియాతో మాట్లా డారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వచ్చి అబద్ధాలను చెప్పారన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 సబ్ గ్యారెం టీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఆ తర్వాత ఎలా మోసం చేస్తోందో.. మహారాష్ట్ర ప్రజలకు వివరించేందుకు.. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మీ ముందుకు వచ్చానని అన్నారు. ఇచ్చిన హామీల్లో 99% ఇంకా ప్రారంభంకాలేదని చెప్పారు.

**అన్ని వర్గాలకు వెన్నుపోటు**

రైతులు, మహిళలు, యువత, కార్మికులు, ఉద్యోగులు.. ఇలా అన్ని వర్గాలకు రేవంత్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని కిషన్‌రెడ్డి చెప్పారు. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ జోడీ.. తెలంగాణ ప్రజలను ఎలా మోసం చేశారో.. అదే తరహాలో మహారాష్ట్ర ప్రజలను కూడా మభ్యపెట్టాలని చూస్తున్నారని, ఎవరూ నమ్మొద్దని చెప్పారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు.. కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మారాయని, తెలంగానలో ఆర్ ఆర్ ట్యాక్స్ పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్నాయన్నారు. తెలంగాణలో పూర్తిగా అధికార దుర్వినియోగం జరుగుతోందని చెప్పారు. తెలంగాణలో గెలిచిన తర్వాత దేశంలో ఏ ఎన్నికలు జరిగినా.. తెలంగాణ సర్కారు నుంచి డబ్బులు తెచ్చి మిగిలిన చోట్ల ఖర్చుపెడుతున్నారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అభివృద్ధి చేసిందని భావిస్తే.. రాహుల్ గాంధీకి సవాల్ చేస్తున్నా.. ముంబై ప్రెస్ క్లబ్ లో చర్చకు సిద్ధమా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

# చాంపియన్ అరవింద్

## చెస్‌లో చెక్‌పెట్టేశాడు

**చెన్నై గ్రాండ్ మాస్టర్స్ టైటిల్ సొంతం**
**ఇరాన్ ప్లేయర్‌పై ఎత్తుకు పైఎత్తులు**
**మెరుగైన ఆటతీరుతో అందరి ప్రశంసలు**

**చెన్నై:**

యువ గ్రాండ్‌మాస్టర్ అరవింద్ చిదంబరం చెస్‌పోటీల్లో చెన్నై గ్రాండ్ మాస్టర్స్ 2024 టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. సోమవారం జరిగిన ఈ టోర్నీ ఫైనల్‌లో వరుసగా రెండు విజయాలు నమోదుచేసిన అతడు.. లెవొన్ అరొనియన్ (యూఎస్ఏ)ను ఓడించి టైటిల్ విజేతగా నిలిచాడు. ఆరో రౌండ్ లో అర్జున్ ఇరిగేసిని ఓడించిన అతడు.. ఏడో రౌండ్‌లో ఇరాన్ ఆటగాడు పర్హమ్ మఘసుద్లూను చిత్తుచేయడంతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన నిలిచి టైటిల్ రేసులోకి వచ్చాడు.

**మెరుగైన ఆటతీరు..**

4.5 పాయింట్లతో అరవింద్, అరోనియన్, అర్జున్ సాధించడంతో ఫైనల్ పోరు టైబ్రేక్‌కు దారితీసింది. ప్లేఆఫ్‌లో అరవింద్‌కు బై దక్కగా అరోనియన్, అర్జున్ గ్రాండ్ ఫైనల్ కోసం తలపడాల్సి వచ్చింది. ఫైనల్‌లో అర్జున్.. అరోనియన్ మధ్య జరిగిన మూడు మ్యాచ్ లలో ఒకటి డ్రాగా ముగియగా ఇరువురు తలా ఓ విజయం సాధించి 1.5 పాయింట్లతో సమానంగా నిలిచారు. కానీ రౌండ్ రాబిన్ దశలో మెరుగైన పాయింట్లతో అరోనియన్ గ్రాండ్ ఫైనల్‌కు అర్హత సాధించగా అర్జున్ మూడో స్థానంతో సరిపెట్టుకున్నాడు.

# సింధూపైనే ఆశలు

**మళ్లీ ఫామ్‌లోకి వచ్చేనా..**

## నేటి నుంచే కుమమొటొ మాస్టర్స్

**కుమమొటొ (జపాన్):**

పారిస్ ఒలింపిక్స్ వైఫల్యం తర్వాత మళ్లీ గాడిలో పడాలని భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్లు చూస్తున్నారు. ఈక్ర మంలో పీవీ సింధు, లక్ష్యసేన్ మరో సవాలుకు సిద్ధమయ్యారు. మంగ ళ వారం జపాన్ వేదికగా జరుగబోయే కుమమొటొ మాస్టర్స్ సూపర్ 500 టోర్నమెంట్ లో ఈ ఇద్దరూ బరిలోకి దిగబోతున్నారు. ఒలింపిక్స్ అనంతరం కొద్దిరోజుల క్రితమే ఆర్కిటిక్ ఓపెన్ తో రీఎంట్రీ ఇచ్చిన సింధు.. డెన్మార్క్ ఓపెన్ లో క్వార్టర్స్ చేరినా కీలక పోరులో ఓడి నిరాశపరిచింది. మరోవైపు లక్ష్యసేన్ తొలి రౌండ్ మ్యాచ్ లలోనే ఓడాడు. ఈ నేపథ్యంలో కుమమొటొ టోర్నీలో పుంజుకోవాలని సింధు, సేన్ పట్టుదలతో ఉన్నారు. కొత్త కోచ్ అనూప్ శ్రీధర్, కొరియా దిగ్గజం లీ స్యూన్ శిక్షణలో రాటుదేలుతున్న సింధు.. ఈ టోర్నీలో సత్తా చాటాలని ఆశిస్తోంది.



**స్పెషల్ స్టోరీ**



# బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ

# రివేంజ్ ఫైట్!

## త్వరలోనే భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా పోరు

- ఆస్ట్రేలియా గడ్డపై అయిదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్
- ఇరు జట్ల మధ్య పోటాపోటీ
- గెలిచి తీరాలని ఉవ్విళ్లూరుతున్న జట్లు
- ఈ ట్రోఫీలో టీమిండియాదే పైచేయి
- ఇప్పటికే 10 సార్లు విజేతగా భారత్
- ఈ వివాదాలను ఎప్పటికీ మార్చిపోలేము

**రెండు దశాబ్దాలుగా ఆస్ట్రేలియా, టీమ్‌ఇండియా మధ్య టెస్టు క్రికెట్‌లో తీవ్రమైన పోటీ నెలకొంది. ముఖ్యంగా ప్రతిష్ఠాత్మక బోర్డర్- గావస్కర్ ట్రోఫీని యాషెస్ సిరీస్‌లా మారిపోయింది. 1996లో ప్రారంభమైన బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో టీమ్‌ఇండియానే పైచేయి సాధించింది. ఇప్పటివరకు 10 సార్లు భారత్ విజేతగా నిలిచింది. ఈ క్రమంలో భారత్- ఆసీస్ జట్లు మధ్య జరిగిన ఈ 10 వివాదాలు గురించి తెలుసుకుందాం.**

**, స్పోర్ట్స్ డెస్క్**

### 1. మంకీ గేట్

క్రికెట్ చరిత్రలో మంకీగేట్ ఒక చీకటి అధ్యాయం. 2008లో సిడ్నీలో జరిగిన టెస్టులో ఆసీస్ ప్లేయర్ ఆండ్రూ సైమండ్స్‌హర్భజన్‌సింగ్ మధ్య వివాదం జరిగింది. తనపై భజ్జీ జాతి వివక్ష వ్యాఖ్యలు చేశాడని సైమండ్స్ ఆరోపించాడు. మంకీగా సంబోధిస్తూ తిట్టాడని అన్నాడు. దీన్ని తీవ్రంగా పరిగణించిన రిఫరీ భజ్జీపై మూడు టెస్టుల నిషేధంతోపాటు మ్యాచ్ ఫీజులో 50శాతం జరిమానా విధించాడు. దీనిపై భారత జట్టు యాజమాన్యం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. దీంతో హర్భజన్‌కు 50శాతం మ్యాచ్ ఫీజును జరిమానాగా విధించారు.

### 2. పేలవమైన అంపైరింగ్

2008 బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో అంపైర్లు పక్షపాతం వహించారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ఆ సిరీస్‌ను ఆస్ట్రేలియా 21తో గెలిచింది. ఈ సిరీస్‌లో ఒక జట్టు మాత్రమే స్పోర్టివ్ స్పిరిట్‌తో ఆడిందని అప్పటి టీమ్ ఇండియా కెప్టెన్ అనిల్ కుంబ్లే వ్యాఖ్యానించాడు. అప్పట్లో ఈ వ్యాఖ్యలపై వివాదం చెలరేగింది.

### 3. గావస్కర్ ఫైర్

1981లో మెల్‌బోర్న్‌లో భారత్‌ఆస్ట్రేలియా మధ్య టెస్టు మ్యాచ్ జరిగింది. టీమ్‌ఇండియా బ్యాటర్ సునీల్ గావస్కర్, చేతన్ చౌహాన్ క్రీజులో ఉన్నారు. ఆస్ట్రేలియా బౌలర్ డెన్నిస్ లిల్లీ విసిరిన బంతి గావస్కర్ కాలికి తగిలింది. దీంతో అంపైర్ ఎల్బీడబ్ల్యూ ఔట్‌గా ఇచ్చాడు. అది ఔట్ కాదని సునీల్ గావస్కర్ బలంగా నమ్మాడు. మైదానంలో నుంచి వెళ్లడానికి ఇష్టపడలేదు. అప్పటికే ఆగ్రహంతో ఉన్న సునీల్ గావస్కర్‌పై డెన్నిస్ లిల్లీ కామెంట్ చేశాడు. దీంతో మైదానం నుంచి తనతో పాటు వచ్చేయాలని చేతన్ చౌహాన్‌ను గావస్కర్ కోరాడు. చేతన్, గావస్కర్ మైదానాన్ని వదిలివెళ్లగా మ్యాచ్ కాసేపు ఆగిపోయింది. మళ్లీ కాసేపటి తర్వాత పరిస్థితి సద్దుమణిగి మ్యాచ్ ప్రారంభమైంది.

### 4. గంగూలీ టాస్ ఆలస్యం

2001 టెస్టు సిరీస్‌లో సౌరభ్ గంగూలీ తనను టాస్ కోసం చాలాసేపు వేచి ఉండేలా చేశాడని స్టీవ్ వా ఆరోపించాడు. ఈ విషయం తనను చాలా గాయపర్చిందని పేర్కొన్నాడు. అయితే తన బ్లేజర్ కనిపించకపోవడం వల్లే టాస్‌కు ఆలస్యంగా వెళ్లానని గంగూలీ కొన్నాళ్ల తర్వాత చెప్పుకొచ్చాడు.

### 5. సచిన్ నాటౌట్

1999లో ఆసీస్ పేసర్ మెక్‌గ్రాత్ వేసిన బంతి సచిన్ భుజానికి తగిలింది. కానీ అంపైర్ ఔట్‌గా డిక్లేర్ చేశాడు. దీంతో సచిన్ డకౌట్ అయ్యాడు. ఈ విషయం కూడా అప్పట్లో దుమారం రేపింది. అంపైర్ నిర్ణయం పట్ల విమర్శలు వ్యక్తమయ్యాయి.

### 6. ద్రవిడ్ క్యాచ్ వివాదం

2001లో ముంబయిలో భారత్‌తో ఆస్ట్రేలియా జట్టు టెస్టు మ్యాచ్ ఆడింది. ఈ మ్యాచ్‌లో ద్రవిడ్ క్యాచ్‌ను స్లిప్‌లో ఉన్న స్లేటర్ పట్టాడు. అది భూమిని తాకిందనే అనుమానంతో అంపైర్ బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద ద్రవిడ్‌ను నాటౌట్‌గా పరిగణించాడు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన స్లేటర్, అంపైర్‌పై అరిచాడు. అలాగే ద్రవిడ్ వద్దకెళ్లి స్లెడ్జింగ్ చేశాడు. అయినప్పటికీ ద్రవిడ్ స్పందించలేదు. అయితే మ్యాచ్ అనంతరం తన తప్పు తెలుసుకున్న స్లేటర్ ద్రవిడ్‌కు క్షమాపణలు చెప్పాడు. దీంతో వివాదం సద్దుమణిగింది.

### 7. కోహ్లి-ఆస్ట్రేలియా అభిమానుల మధ్య గొడవ

సిడ్నీలో 2012లో మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఓ అరుదైన ఘటన జరిగింది. కోహ్లి ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో అతడిపై ఆస్ట్రేలియా అభిమానులు దూషణలు చేశారు. దీంతో కోహ్లికి కోపం వచ్చి తన కుడిచేతి మధ్య వేలును ఆస్ట్రేలియా అభిమానులకు చూపించాడు. ఆ ఫొటోలు అప్పట్లో అన్ని వార్తా పత్రికల్లోనూ ప్రచురితమయ్యాయి. దీంతో కోహ్లిపై ఒక మ్యాచ్ నిషేధం, ఫీజులో సగం జరిమానా విధించారు.

### 8. గంభీర్-వాట్సన్ వైరం

2008లో భారత పర్యటనకు ఆస్ట్రేలియా వచ్చినప్పుడు ఈ ఉదంతం జరిగింది. దిల్లీ వేదికగా జరిగిన టెస్టులో గౌతమ్ గంభీర్‌షేన్ వాట్సన్ మధ్య కాస్త గొడవ జరిగింది. వాట్సన్ బౌలింగ్‌లో షాట్ ఆడిన గౌతీ, సింగిల్ తీసి నాన్ స్ట్రైక్ ఎండ్ వెళ్లాడు. అయితే మరో పరుగుకు చాన్స్ ఉండటం వల్ల ముందుకువచ్చాడు. ఈ క్రమంలో మధ్యలో అడ్డుగా వచ్చిన వాట్సన్‌ను తన మోచేతితో తోశాడు. ఇది వివాదంగా మారింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన ఐసీసీ గౌతీపై ఒక మ్యాచ్ నిషేధం విధించింది.

### 9. పిచ్ లో బీర్ పార్టీ

ఈ వివాదం ఆటగాళ్లకు సంబంధం లేదు. 2012లో పెర్త్ లోని వాకా స్టేడియంలో గ్రౌండ్ స్టాఫ్ బీర్ పార్టీని చేసుకున్నారు. దీనిపై టీమ్ ఇండియా ఆటగాళ్లు, మేనేజమెంట్ ఆగ్రహం వ్యక్తం చేసింది.

### 10. ద్రవిడ్ చెవికి గాయం

2004లో ఆసీస్ పర్యటనకు భారత్ వెళ్లింది. అందులో భాగంగా సిడ్నీలో జరిగిన మ్యాచ్‌లో బ్రెట్ లీ వేసిన బౌన్సర్ ద్రవిడ్ చెవికి తగిలింది. దీంతో ద్రవిడ్ చెవి నుంచి రక్తం వచ్చింది. ఈ విషయంపై భారత అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా ద్రవిడ్‌కు గాయం కాగానే అప్పటి కెప్టెన్ గంగూలీ రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశాడు.